
# మనం చేసిన చెడుపనులను దేవుని ముందు ఒప్పుకోవాలి

## బాప్తీస్మమిచ్చు యోహాను పరిచర్య



పిల్లల వయసు మరియు అవసరాలకు సరిపోయే కార్యక్రమాలను ఎన్నుకొండి.

**ప్రార్థన:** "ప్రియ ప్రభువా ప్రతి బిడ్డా తన పాపాలను మీ ముందు ఒప్పుకోవడానికి సహాయం చేయండి. వారి పాప బంధకాలను మీరు ఛేదించి, వారిని అవమానం నుండి, చెడు అలవాట్ల నుండి విడిపించి వారి మనస్సాక్షిని శుద్ధీకరించండి. మా ప్రార్థన వినండి మమ్మల్ని క్షమించి మా హృదయాలకు శాంతినివ్వండి."



ప్రజలు తమ పాపాలను దేవుని ముందు ఒప్పుకొని పాపక్షమాపణ పొందడానికి బాప్తీస్మమిచ్చు యోహాను ఏవిధంగా సహాయం చేశాడో ఎవరైనా వివరించాలి. అది చెప్పడానికి మత్తయి 3:1–12 మరియు లూకా 3:10–18 చదివి సిద్ధపడండి. కథ చెప్పిన తర్వాత క్రింది ప్రశ్నలనడగండి :

- బాప్తీస్మమిచ్చు యోహాను ప్రజలకు ఎక్కడ బోధించాడు? *(మత్తయి 3:1)*
- ప్రజలు ఏం చేయాలని బాప్తీస్మమిచ్చు యోహాను చెప్పాడు? *(మత్తయి 3:1)*
- తాము పశ్చాత్తాపపడ్డామని చూపడానికి ప్రజలు ఏ రెండు పనులు చేశాడు? *(మత్తయి 3:6)*
- "పశ్చాత్తాపం" అంటే ఏమిటి? *(మన పాపాలనుండి మరలి దేవునికి లోబడడం)*
- తాము పశ్చాత్తాపపడనవసరం లేనంత నీతిమంతులమని తలంచే ప్రజలను యోహాను ఏమని సంబోధించాడు! *(మత్తయి 3:7–11 అతడు వారిని సర్పాలని అన్నాడు. వారికి బాప్తీస్మమివ్వడానికి నిరాకరించి రాబోయే తీర్పును గూర్చి హెచ్చరించాడు.)*
- "నా వెనక వచ్చువాడు నాకన్నా శక్తిమంతుడని" యోహాను ఎవరిని ఉద్దేశించి అన్నాడు? *(యేసును గూర్చి అన్నాడు)*
- యేసు వచ్చిన తర్వాత ఏం చేస్తాడని యోహాను చెప్పాడు? *(మత్తయి 3:11–12 పశ్చాత్తాపపడిన వారికి యేసు పరిశుద్ధాత్మలో బాప్తీస్మమిచ్చి మిగిలిన వారికి తీర్పుతీర్చి తగిన శిక్ష విధిస్తారు)*
- తాము పశ్చాత్తాపపడిన దానికి గుర్తుగా ఏం చేయాలని యోహాను జన సమూహాలకు చెప్పాడు! *(లూకా 3:10–11)*
- లోభత్వంతో నిండిన సుంకపుదారులకు బాప్తీస్మమిచ్చిన తర్వాత యోహాను వారికేం చెప్పాడు? *(లూకా 3:12–13)*
- సైనికులను ఏం చేయమని యోహాను చెప్పాడు? *(లూకా 3:14)*

పశ్చాత్తాపపడిన ప్రజల కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా ప్రదర్శించండి.

- పిల్లలు ఈ నాటికను ఆరాధన సమయంలో పెద్దలముందు ప్రదర్శించడానికి తగిన ఏర్పాట్లు చేయండి.
- మీరు పిల్లలకు బోధించే సమయంలో నాటిక రిహార్సల్ చేయించండి.
- పెద్దపిల్లలు చిన్న పిల్లలకు సిద్ధపాటులోనూ ప్రదర్శనలోనూ సహాయపడాలి.
- యోహాను, పరిసయ్యులు కథకుడు మరియు ఒక బాలిక పాత్రలను ఎవరైనా పెద్దవారు గాని లేదా పెద్ద పిల్లలు గాని ధరించాలి.
- చిన్నపిల్లలైతే సుంకపుదారు, సైనికుడు మరియు యూదా ప్రజల పాత్రలను ధరించాలి.

**కథకుడు:** మత్తయి 3:1–12 నుండి కథలోని మొదటిభాగం చెప్పాలి తర్వాత “పశ్చాత్తాపపడిన యెరూషలేం బాలిక ఏమంటుందో వినండి” అనాలి.

**బాలిక:** యూదయ మరియు యెరూషలేంలో జీవించే మేమంతా ఎన్నో చెడుపనులు చేశాము. కాని మాలో ఎక్కువ మందిమి మార్పుచెంది, దేవునికి లోబడాలని అనుకొంటున్నాం. నేను నా పాపాలు ఒప్పుకొంటున్నాను”.

**యోహాను:** “దేవుడు నిన్ను క్షమించాడు. వచ్చి బాప్తీస్మం తీసుకో”.

**పరిసయ్యుడు:** *(గర్వంగా)* పరిసయ్యులమైన మేము మతాధికారులం. మేమెంతో మంచి జీవితం జీవిస్తాం. మంచి పనులు చేయడం ద్వారా మేము దేవుని అనుగ్రహం పొందాం గనుక బాప్తీస్మం కూడ పొందుతాం.

**యోహాను:** సర్పసంతానమా! రాబోయే ఉగ్రతనుండి తప్పించుకోవడానికి మిమ్మల్ని హెచ్చరించిందెవరు? మీరు మార్పుపొంది దేవునికి లోబడుతున్నారని చెప్పగల మంచి ఫలాలను ఫలించండి, వెళ్ళండి.

**కథకుడు:** లూకా 3:10–18 నుండి కథలోని రెండవ భాగం చెప్పండి. ఆ తర్వాత “ఆ లోభియైన సుంకపుదారు ఏమంటున్నాడో వినండి” అని గట్టిగా చెప్పాలి.

**సుంకపుదారు:** మేమెంతో స్వార్థపూరితంగా చెడుపనులు చేశాం. ఇప్పుడు మేం ఏం చేయాలి.



**యోహాను:** మీరు ఎంతైతే వసూలు చేయాలో అంతే చేయండి, మీరు మీ పాపాలు ఒప్పుకొన్నారు, దేవుడు మీ పాపాలను క్షమించాడు వచ్చి బాప్తీస్మం పొందండి.


**సైనికుడు:** మరి మా సైనికుల మాటేమిటి? మేమేం చేయాలి? మేం కూడా ఎన్నో పాపాలు చేశాం.

**యోహాను:** ఎవరి దగ్గరి నుండీ బలవంతంగా డబ్బు తీసుకోవద్దు. ఎవరినీ అన్యాయంగా బాధించవద్దు. మీకొచ్చే జీతాలతో తృప్తిపడండి. మీరూ మీ పాపాలు ఒప్పుకొన్నారు. గనుక వచ్చి బాప్తీస్మం పొందండి.

**కథకుడు:** నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపు.

**ప్రశ్నలు:** ఒకవేళ పిల్లలు పెద్దల ముందు ఈ నాటికను ప్రదర్శించినట్టయితే పైన ఇవ్వబడిన ప్రశ్నలు కూడ వారు పెద్దలనడగవచ్చు.

అగ్నిమంటల **పటాన్ని చిత్రించండి.** వాటిని పిల్లలు ఆరాధన సమయంలో పెద్దలకు చూపించవచ్చు. మరణించిన వారిని యేసు తిరిగి లేపినప్పుడు అది కోత సమయం వలె ఉంటుందని వివరించండి.



- విశ్వాసులు యేసుతో పాటు ఎప్పటికీ జీవిస్తారు.
- ఆయన యందు విశ్వాసముంచిన వారిని దేవుడు వేరుపరుస్తాడు. ఎలాగైతే పంటను కోసేవారు గింజలను, పొట్టునూ వేరు చేస్తారో ఆ విధంగా.

**కవిత:** పిల్లలు కీర్తన 51 నుండి క్రింది వచనాలను అప్పజెప్పాలి.

2. నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము.
3. నా అతిక్రమములు నాకు తెలిసేయున్నవి. నా పాపమెల్లప్పుడు నా యెదుట నున్నది.

4. నీకు కేవలము నీకే విరోధముగా నేను పాపము చేసి యున్నాను.
నీ దృష్టి యెదుట నేను చేడుతనము చేసి యున్నాను.

5. నేను పాపములో పుట్టినవాడను. పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను.

7. నేను పవిత్రుడనగునట్లు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము.
హిమము కంటెను నేను తెల్లగా నుండునట్లు నీవునన్ను కడుగుము.

10. దేవా నాయందు శుద్ధ హృదయము కలుగజేయుము.
నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము.

పెద్దపిల్లలు పాపము ఒప్పుకోవడం మరియు క్షమాపణ పొందడం గూర్చి కవితలు, పాటలు వ్రాయాలి.

కీర్తన 51:10ని **కంఠస్థం చేయండి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net